ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ



భామిని: పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీతంపేట: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అంటే నమ్మకం. టీడీపీ అధినేత చంద్ర బాబు అంటే మోసం, ద్రోహం అని ప్రజలకు కూటమి పాలన ఏడాదిలో తెలిసిందని ఎంపీపీ బి.ఆదినారాయణ అరోపించారు. ఈ మేరకు మంగ ళవారం ఆయన జగన్ అంటే నమ్మకం..చంద్ర బాబు అంటే మోసం ప్రజాకోర్టు చార్జ్ షీట్ అనే పుస్తకాన్ని ఎంపీపీ కార్యాలయం ఆవరణలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలప క్షాన వైఎస్సార్‌సీపీ నిలబడుతుందన్నారు. చంద్ర బాబు హయాంలో గిరిజనాభివృద్ధి శూన్యమ న్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, గత వైఎస్సార్‌సీపీ హయాంలో ఆరునెలల్లోనే హామీలన్నీ నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎ.కళావతి, హెచ్.ఆదిలక్ష్మి, విజయకుమారి, వెంకు నాయుడు, బి.తిరుపతిరావు, ఎంపీటీసీలు ఎస్.చం ద్రశేఖర్‌రావు, గణేష్, మంగయ్య, వైఎస్సార్‌సీపీ



సీతంపేట: ప్రజాకోర్టు చార్జ్ షీట్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తదితరులు

నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నిమ్మక కాం తారావు, నాయకులు సోమేషు, బి.అప్పారావు, రామారావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

వీరఘట్టం: వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చం ద్రబాబు నాయుడు అని వైఎస్సార్‌సీపీ వీరఘట్టం మండల వైస్‌ప్రెసిడెంట్ పిన్నింటి శ్రీనివాసరావు అన్నారు.ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ ఊదరగొట్టి అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ముద్రించిన 'జగన్ అం టే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం' అనే పుస్త కావిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం వీర ఘట్టం మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బూరాడ చిన్న, శంభాన శ్రీను, దొలూరు శ్రీకాంత్, పిన్నింటి దుర్గా రావు, అంబళ్ల రవి, భోగి మదన్, నల్లబిల్లి విశ్వేశ్వర రావు, తూముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముమ్మాటికీ వెన్నుపోటు ప్రభుత్వమే

భామిని: ప్రజలను హామీల వర్షంలో తడిపి వాటిని అమలు చేయకుండా తిరిగి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది టీడీపీ కూటమి ప్రభుత్వమని భామిని మండల వైఎస్సాఆర్‌సీపీ నాయకులు మంగళ వారం ఆరోపించారు. ఈ మేరకు భామిని మండ లం బాలేరులో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్య క్షుడు, ఎంపీటీసీ కొత్తకోట చంద్రశేఖర్, ఎంపీటీసీ పాలక ఉషారాణి, బాలేరు సర్పంచ్ జామి ప్రభాక ర్‌ల ఆధ్వర్యంలో జగన్ అంటే నమ్మకం..చంద్ర బాబు అంటే మోసం వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సా ర్‌సీపీ నాయకుడు, మాజీ డైరెక్టర్ కొత్తకోట ఆంజనే యులు, మాజీ సర్పంచ్ దామోదర కంటయ్య, కిల్లారి చంటి, కార్యకర్తలు పాల్గొన్నారు.



వీరఘట్టం: పుస్తకావిష్కరణ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

'సూపర్‌సిక్స్' పేరుతో ప్రజలకు వెన్నుపోటు

గుమ్మలక్ష్మీపురం/ గుమ్మలక్ష్మీపురం(కురుపాం): సీఎం పదవి కోసం కూటమిగా ఏర్పడి 'సూపర్ సిక్స్' పేరుతో రాష్ట్ర ప్రజలను టీడీపీ అధినేత చంద్ర బా బు వెన్నుపోటు పొడిచారని గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఎంపీపీలు కుంబురుక దీనమయ్య, శెట్టి పద్మావతి అన్నారు. టీడీపీ కూట మి ఏడాది పాలన లో ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ వైఎస్సార్ సీపీ ముద్రించిన వెన్నుపోటు బ్రోచర్లను ఆయా మం డల కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళ వారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి, కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తోందని మండిప డ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌తో పాటు సుమారు 143 హామీలను ఇచ్చారని, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని, వాటిని మరిపించేందుకు రోజుకో ఘటన తెరపైకి తెస్తూ ప్రజల్ని వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు. ప్రజలంతా ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని గమనిస్తు న్నారన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎన్ని ఇబ్బందులు ఉన్నా జగన్‌మోహన్ రెడ్డి అమలు చేశారని, పార్టీలకతీతంగా సంక్షేమ పథ కాలు అందించారని గుర్తు చేశారు. కూటమి పాలన లో రాష్ట్ర ప్రజలకు సంక్షేమం కరువై బతుకు భార మైందన్నారు. కురుపాంలో నిర్వహించిన కార్యక్ర మంలో జెడ్పీటీసీ గొర్లె సుజాత, ఆ మండల వైఎస్సా ర్‌సీపీ కన్వీనర్ ఇంటికుప్పల గౌరీశంకరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడులు నూరుల్లా, వైస్ ఎంపీపీ అన్నాజీరావు, ఎంపీటీసీలు బంగారునాయుడు, సోమయాజులు,స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్ర టరీ షేక్ నిషార్, గుమ్మలక్ష్మీపురంలో వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు గొరిశెట్టి గిరిబాబు, నిమ్మక గోపాల్,ఎన్.నాగేశ్వరరావు, మం డల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.గౌరీశంకర రావు, సర్పంచ్ ఆర్.ఎస్.చైతన్య స్రవంతి, కె.వాసుదే వరావు తదితరులు పాల్గొన్నారు.



గుమ్మలక్ష్మీపురం(కురుపాం): కురుపాంలో వెన్ను పోటు బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జియ్యమ్మవలస రూరల్: వెన్నుపోటు బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కక్ష సాధింపులు తప్ప చేసిందేమీ లేదు

జియ్యమ్మవలస రూరల్: కూటమి ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో కక్షసాధింపులే తప్ప అభివృద్ధి కానీ, ప్రజలకు చేసిన సంక్షేమం కానీ ఏమీ లేదని జెడ్పీటీసీ సభ్యురాలు మూడడ్ల శశికళ అన్నారు.చం ద్రబాబు ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ వైఎస్సార్‌సీపీ ముద్రించిన వెన్నుపోటు బ్రోచర్లను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కోట రమే ష్‌నాయుడు ఆధ్వర్యంలో చినమేరంగి కోటలో మం గళవారం ఆవిష్కరించా రు. వైస్ ఎంపీపీ సంపత్ కుమార్, నాయకులు లోలుగు నారాయణరావు, బలగ వెంకటరమణ, ఉషారాణి, రమణమ్మ, ఎం.కి శోర్, ఈదలరాములు, అశోక్, తవిటినాయుడు, శం కరరావు పాల్గొన్నారు.

ఆసనం.. ఆరోగ్య సోపానం

పాలకొండ రూరల్: యోగాసనం ఆరోగ్య సోపాన మని పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్యాంబాబు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2తో కలిసి అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. క్రమం తప్పకుండా యోగా చేయ డంతో ఒత్తిడిని అధిగమించడంతో పాటు ఆరోగ్యం పొందవచ్చన్నారు. అన్ని వర్గాల వారు యోగాపై ఆసక్తి పెంచుకోవాలని నినదిస్తూ ఆర్టీసీ కాంప్లెక్స్ వరకూ ర్యాలీ కొనసాగించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.జయమణి, అధ్యాపకులు బి.రాజు, రాఘవేంద్రనాయుడు, శాంతి, ఎస్.సీతారాం తదిత రులు పాల్గొన్నారు.



యోగాపై అవగాహన ర్యాలీ చేపడుతున్న డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు

కాలువ మరమ్మతులు



ఇరిగేషన్ కాలువను యంత్రసాయంతో పునరుద్ధరిస్తున్న దృశ్యం

పాలకొండ రూరల్: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు నీటి ఇబ్బందుల నుంచి రైతులకు కొంత మేర ఉపశమనం కల్పించేందుకు ఇరిగేషన్ అధికారులు స్పందించారు. రైతులు, ఆయా సం ఘాల నాయకులు పామోటి వైకుంఠరావు, రౌతు సోంబాబు, శ్రీనివాసరావు తదితరుల పర్యవేక్షణలో జేసీబీ సాయంతో స్థానిక వీర ఘట్టం రహదారిలో గల గజాలాకానా దిగువ ఉన్న పోతుల గెడ్డకు అనుసంధానంగా పూర్వపు ఇరిగేషన్ కాలువలను మెరుగుపర్చారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ సాగునీటి కాలువలో పూడికలు పేరుకుపోవడంతో కాలువ రూపు కోల్పోయింది. ఈ సమస్యను అధికారు లకు విన్నవించిన రైతుల సూచనలతో మంగళ వారం పనులు చేపట్టారు.

ఏజెన్సీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

కొమరాడ: మండలంలోని తొమ్మిది ఏజెన్సీ గ్రామా ల్లో ధర్తి ఆబ జన్ భగిదరి అభియాన్ కార్యక్ర మంలో భాగంగా మౌలిక సదుపాయాలు కల్పించనున్నా మని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.రమేష్ తెలిపారు. జాతీయ గౌరవ్ వర్ష్ వేడుకలు సందర్భంగా ధర్తి ఆబ జన్ భగిదరి అభియాన్‌కు ఎంపికైన మండలం లోని చినఖేర్జిల గ్రామంలో గిరిజనులకు సోమ వారం అవగాహన కల్పించా రు.ఈసందర్భంగా ఎం పీడీఓ మాట్లాడుతూ ఎంపిక చేసిన ఏజెన్సీ గ్రామా ల్లో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పా రు.చినఖేర్జిల గ్రామంలో 25 మందికి కుల ధ్రువీకర ణ ప్రతాలు, 30 మందికి రేషన్‌కార్డులు, అయిదుగు రికి సామాజిక భద్రత పింఛన్లు అందాజేశామని చెప్పారు.అలాగే వైద్యశిబిరం నిర్వహించి ప్రజలకు వైద్యసేవలందించారు.డిప్యూటీ ఎంపీడీఓ రాధాకృ ష్ణ, సర్పంచ్ గంగాధర్, వెలుగు ఎంపీఎం సురేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు కుల ధ్రువీకరణ ప్రతాలు అందజేస్తున్న ఎంపీడీఓ రమేష్

దుర్గమ్మ సేవలో రైతులు



అమ్మవార్లకు చల్లదనం చేసేందుకు ముర్రా టలు, ఘటాలు తీసుకు వెళ్తున్న భక్తులు

పాలకొండ రూరల్: ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశ కావడంతో రైతు కుటుంబాలు దుర్గమ్మ దేవస్థా నానికి పోటెత్తాయి. ఈ ఏడాది వాతావరణ అను కూలతతో పాటు పంటలు అధిక దిగుబడులు ఇవ్వాలని కోరుతూ అమ్మవారికి సంబరాలు చేప ట్టారు. మండలంలోని మెట్టు భూముల్లో నీటి అనుకూలతను ఆసరాగా చేసుకుని రైతులు మం గళవారం వెదలు జల్లారు. అంతకు ముందు పొలాల వద్ద పూజలు చేశారు. ఈ ప్రాంత రైతుల ఇలవేల్పు అయిన గారమ్మ, నీలమ్మ, అసిరమ్మ తల్లి ఆలయాల వద్దకు చేరుకుని మొక్కులు చెల్లిం చారు. పుణ్యజలాలతో అమ్మవార్లకు అభిషేకించి చల్లదనం చేశారు. దుర్గమ్మ దేవస్థానంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయమే మేలు

గరుగుబిల్లి: అన్ని విధాలా మేలైన పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులు ముం దుకు రావాలని ప్రకృతి వ్యవసాయ రీజనల్ టెక్ని కల్ అధికారి జి.హేమసుందర్ కోరారు.మండలం లోని దత్తివలస, చిలకాం గ్రామాల్లో రైతులు ఏటీ ఎం మోడల్ విధానంలో చేస్తున్న ప్రకృతి వ్యవసా యాన్ని ఒడిశా రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల బృంద సభ్యులతో కలిసి మంగళవారం పరిశీలించారు. విత్త నశుద్ధికి అవసరమైన బీజామృతం, తెగుళ్ల నివార ణకు వినియోగించే కషాయాలు, ద్రావణాల తయారీ, వాటిని వియోగించే విధానాన్ని రైతులకు, ఒడిశా బృందానికి వివరించారు. ఆహారభద్రతకు ఏటీఎం మోడల్ ఎంతో దోహదపడుతుందని హేమ సుందర్ అన్నారు. పండ్ల తోటల్లో అంతరపం టలుగా పసుపు, అల్లం, పైనాపిల్, ఆకు కూరలు సాగుచేసు కుంటే అదనపు ఆదాయం వస్తుందని చెప్పారు. స్వచ్ఛంద సంస్థల కో-ఆర్డినేటర్ దినేష్, బృంద సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తరు ణ్, ఆదిత్య, అన్నపూర్ణ, దేవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బుడా అప్రూవల్‌కు స్థలపరిశీలన

జియ్యమ్మవలస రూరల్: బొబ్బిలి అర్బన్ డెవల ప్మెంట్ అథారటీ (బుడా) అప్రూవల్‌కు అలమండ పంచాయతీలోని 177వ సర్వే నెంబర్‌లో ఉన్న సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని తహ సీల్దార్ వై.జయలక్ష్మి మంగళవారం పరిశీలించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈభూమిని వినియోగించనున్న నేపథ్యంలో బుడా అప్రూవల్ కోసం పరిశీలించామని ఆమె చెప్పారు. ఆమె వెంట డీటీ ఆర్.పకీరు, వీఆర్ఓ దూసి తిరుపతిరావు, ఉన్నారు.

యోగాసనం వేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం

వీరఘట్టం: ఈనెల 21న జరగనున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మంగళవారం బిటివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. యోగాసనం వేద్దాం..ఆరోగ్యంగా ఉందాం అంటూ వ్యాయామ ఉపాధ్యాయుడు శిర్లాపు ఉమామహేశ్వరరావు విద్యార్థులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



పీడీ ఉమామహేశ్వరరావు సూచనలతో యోగాసనం వేస్తున్న విద్యార్థులు

క్లుప్తంగా

సందడిగా విత్తనాల వారాలు



నేరడిలో గ్రామదేవత ఘటాల ఊరేగింపు

భామిని: మండలంలోని నేరడి-బిలో మంగళ వారం విత్తనాల వారాలు పేరున గ్రామదేవ తకు పూజలు నిర్వహించారు.ఖరీఫ్ సీజన్ ఆరంభ సూచకంగా విత్తనాలు వేసే ముందు రైతులు గ్రామదేవత సంబరాలు చేయడం ఆన వాయితీ. ఈ సందర్భంగా మేళతాళాలు, ఘటాలతో ముర్రాటలు తీసుకుని ఊరేగింపు నిర్వహించి గ్రామదేవతకు పూజలు చేశారు.


సరిహద్దులో వాహన తనిఖీలు



సరిహద్దులో వాహన తనిఖీలు చేస్తున్న ఎస్సై అప్పారావు, సిబ్బంది

భామిని: మండలంలోని బత్తిలి సరిహద్దులో ఎస్సై ఎ.అప్పారావు ఆధ్వర్యంలో మంగళ వారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఒడిశా నుంచి వస్తున్న వాహనాలను ఆపి నిశితంగా పరిశీలించారు. రెండు రోజులుగా ఒడిశా వైపు నుంచి వస్తున్న వాహనాల తనిఖీలు కొనసాగించారు. అనుమానిత వాహ నాలపై దృష్టి సారించి నిషేధిత వస్తువుల రవాణా నియంత్రణకు పరిశీలించారు.

జగన్నాథ రథయాత్ర కోసం సన్నద్ధం



జగన్నాథ మందిరానికి చేరుకున్న దశావతార అలంకరణలు

భామిని: మండలంలోని బత్తిలిలో కొలువైన శ్రీ జగన్నాథ, బలభద్ర,సుభద్ర ఆలయంలో ఈనెల 27 నుంచి జరగనున్న రథయాత్రకు ఆవసరమైన అలంకరణ వస్తువులను కమిటీ సమీకరిస్తోంది. ప్రధానంగా సుమారు రూ.1లక్ష వ్యయం కాగల దశావతారాల బొమ్మలను తెప్పించారు.యాత్ర సమయంలో ఆలంకరణకు అనుగుణంగా మఠాధిపతి మదన్‌మోహన్ దాస్ పర్యవేక్షణలో వస్తువు లను కొనుగోలు చేశారని ఆలయ అర్చకుడు ప్రతాప్ చంద్ర సాహు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ



ఉమా మహేశ్వరరావు



శివున్నాయుడు

గరుగుబిల్లి: మండల సహాయ గణాంకాధికారిగా(ఏఎస్ఓ) సీహెచ్.ఉమామహే శ్వరరావు మంగళవారం బాధ్యతలు స్వీక రించారు. ఈయన మక్కువ మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈయన గరుగు బిల్లితోపాటు పాచిపెంట మండలానికి ఇన్‌చార్జ్‌గా విధు లు నిర్వహించనున్నారు.

జియ్యమ్మవలస ఏపీఎంగా శివున్నాయుడు

జియ్యమ్మవలస రూరల్: మండల వెలుగు ఏపీ ఎంగా బొంతాడ శివున్నాయుడు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పార్వ తీపురం వెలుగు కార్యాలయం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

ఏఓగా వరప్రసాద్ బాధ్యతల స్వీకరణ



శ్యామరామవర ప్రసాద్‌రావు

పాలకొండ: మండల వ్యవ సాయ శాఖ అధికారిగా శ్యామరామ వర ప్రసాద్ మం గళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇంతవరకు పనిచేసిన వై.వాహిని సీతం పేట ఏవోగా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో ఆమదాలవలస భూసార పరీక్షా కేంద్రం నుంచి శ్యామరామ వరప్రసాద్‌రావు బదిలీపై వచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు తనకు నియోజకవర్గంలోని పలు మండలాల్లో పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు.

వరి విత్తనాల పంపిణీ

జియ్యమ్మవలస రూరల్: మండలంలోని పెద బుడ్డిడి, జియ్యమ్మవలస గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి విజయభా రతి ఆధ్వ ర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందు గా రైతు లకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. వరి నారు మడుల తయారీ, యాజమాన్యపద్ధతులపై రైతులకు అవగాహనకల్పించారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. భారతి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు కిట్ల పంపిణీ

జియ్యమ్మవలస: అల్లువాడ సచివాలయం పరిధి పారిశుద్ధ్య కార్మికులకు హెల్మెట్‌లు, బూట్లు, కళ్లద్దాలు, షర్టులు, మెడికల్ కిట్లు, గ్లౌసులు,మాస్కులతో కూడిన కిట్లను సర్పంచ్ బొంగు పరిశినాయుడు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో గాడి తప్పిన పాలన

వీరఘట్టం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పాలన గాడి తప్పిందని వ్యాఖ్యలు వినిపిస్తు న్నాయి. ప్రస్తుతం ఉన్న తహసీల్దార్ సత్యనారాయ ణకు బదిలీ అయింది. ఇంతలో ఆయనను విశాఖప ట్నంలో ఈనెల 21న జరగనున్న యోగా డే వేడుక ల్లో విధులు నిర్వహించేందుకు ఉన్నతాధికారులు పంపించారు. ప్రస్తుతం ఆయన ఇక్కడి నుంచి రిలీవ్ అయితే కొత్తగా బదిలీపై రావాల్సిన తహ సీల్దార్ వస్తారు. ప్రస్తుతం తహసీల్దార్ కుర్చీ ఖాళీ అవడంతో కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఎవరికి నచ్చిన సమయంలో వారు కార్యాలయానికి వస్తుండడంతో తహసీల్దార్ కార్యాలయం పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం సర్వే టీడీ ప్రసా దరావుకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినప్పటికీ కొన్ని ధ్రువీకరణ పత్రాలను ఆయన మంజూరు చేయలేకపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ పరిస్థితి ఓ కొలిక్కి వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్న తహసీల్దార్ కుర్చీ

సాగులో మెలకువలు పాటించాలి

వీరఘట్టం: అధిక దిగుబడుల కోసం రైతులు సాగు లో మెలకువలు పాటించాలని మండల వ్యవసా యశాఖ అధికారి జక్కువ సౌజన్య సూచించారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలం లోని కుంబిడి-ఇచ్ఛాపురం, గదబవలస పంచాయ తీల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. పచ్చిరొట్ట విత్తనాలతో భూసారం పెరుగుతుందని కార్యక్ర మంలో సూచించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు సబ్సిడీపై వచ్చిన వరి విత్తనాలను అంద జేశారు. సమావేశంలో సర్పంచ్‌లు బి.గౌరి నాయుడు, రాయల కృష్ణ, వీఏఓ గుణశేఖర్, కె.లావణ్య తదితరులు పాల్గొన్నారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడు తున్న ఏఓ సౌజన్య

విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఆందోళన

వీరఘట్టం: మండలంలోని గడగమ్మ గ్రామంతో పాటు పంట పొలాల్లో చేతికందే ఎత్తులో విద్యుత్ వైర్లు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని రైతు లు పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వీర ఘట్టం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. దశాబ్దాల క్రితం ఈ విద్యుత్ స్తంభాలు దూరదూరంగా వేయడంతో ప్రతి రెండు స్తంభాల మధ్య విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో ఉన్నాయ న్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో నిత్యం రైతులు పొలాలకు పనులకు వెళ్తున్నారని, ఆ సమ యంలో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే రైతు కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు లైన్ ఇన్‌స్పెక్టర్ గుర్రం సుధాక ర్‌కు వినతిపత్రం ఇచ్చారు.



లైన్ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడుతున్న గడగమ్మ రైతులు

90 శాతం రాయితీపై వరివిత్తనాల సరఫరా

సీతంపేట: గిరిజన రైతులకు 90శాతం రాయితీపై వరివిత్త నాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయా దికారి వాహిని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె మండలంలోని హడ్డుబంగి, గొయిదిలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో వరి విత్తనాలు రైతలకు పంపిణీ చేశారు. రైతు సేవాకేంద్రాల ద్వారా 1500 క్వింటాళ్ల వరివిత్తనాలు సరఫరాకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అనంతరం రైతు లకు వివిధ రకాల ఖరీఫ్ పంటలపై సూచనలు, సలహాలు ఇచ్చారు.



రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపవో వాహిని

రెగ్యులర్‌గా పిల్లలను పాఠశాలకు పంపించాలి

సీతంపేట: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ రెగ్యులర్‌గా పాఠశాలకు పంపించాలని పణుకువ లస పాఠశాల హెచ్ఎం నెల్లి సత్యంనాయుడు అన్నారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ పిల్లలు డ్రాపవుట్ అవకుం డా చూడాలని కోరారు. బడిఈడు చిన్నారులు బడి లోనే ఉండాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సహో పాధ్యాయురాలు కె.లక్ష్మి, విద్యాకమిటీ చైర్మన్ శివ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్ఎం సత్యంనాయుడు

చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలి

సీతంపేట: చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ విజేత అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె మండలంలోని సవర బంగిగూడలో ఎస్‌హెచ్‌జీలకు చేపల పెంపకంపై అవగాహన కల్పించారు. చేపల పెంపకంలో మెలకు వలు, మార్కెటింగ్, ఆదాయవనరుల గురించి వివ రించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు సన్యాసి రావు, భామిని వీఎఫ్ఏ ఆదినారాయణ, సింహాచ లం తదితరులు పాల్గొన్నారు.



చేపల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న వీఎఫ్ఏ

ఇటుక బట్టీ వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు

గుమ్మలక్ష్మీపురం(కురుపాం): కురుపాం మండలం లోని బొడ్డమానుగూడ గ్రామ సమీపంలోని ఇటుక బట్టీ గుంత వద్ద నీలకంఠాపురం ఎస్ఐ ఎన్.నీలకంఠా రావు మంగళవారంహెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇటుకలు తయారు చేసేందుకు మట్టిని తవ్విన గుంత లో(బట్టీ వద్ద) ఇటీవల చేపల కోసం దిగి ఇరువురు బాలికలు మట్టిలో కూరుకుపోయి మృతిచెందిన సం గతి విదితమే. ఈ ఘటనపై స్పందించిన ఎస్ఐ ఎస్పీ ఆదేశాల మేరకు గుంత ప్రమాదకమైనది, ఎవరూ దొగొద్దంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి, చుట్టు పక్కల గ్రామస్తులను అప్రమత్తం చేశారు.



హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన ఎస్ఐ నీలకంఠారావు

పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం

గరుగుబిల్లి: మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీపీఎం రామ్మోహనరావు అన్నారు. మండలంలోని వెలుగు కార్యాలయాన్ని మం గళవారం ఆయన సందర్శించారు. గృహ అవసరాల ప్రణాళికల అమలు, మహిళా సంఘాల రుణాలు, తదితర అంశాలపై స్థానిక ఏపీ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనే జర్ దీక్షతో సమీక్షిం చారు. అనంతరం డ్వాక్రా సంఘాల సభ్యు లతో సమావేశం నిర్వ హించారు. ఈసందర్భం గా ఆయన మాట్లా డుతూ పంచాయతీల వారీగా సంఘాల్లోని సభ్యుల బయోమెట్రిక్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని వీఓఏలను ఆదేశించామని చెప్పారు. మహిళలతో చిన్న తరహా పరిశ్రమలను స్థాపించి నిరంతరం ఆదాయం పొందే లా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. డీఆర్‌డీఏ ఎంసీపీ బి.బంగారమ్మ, ఎం.చినతల్లి, ఏపీఎం పి.అప్ప లనాయుడు, సీసీలు పాల్గొన్నారు.